MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 18-04-2026

## శెట్టిపాలెం ఇండియన్ గ్యాస్ గోదాములో

# అంతా గోల్ మాల్..!

- బుక్ చేసి 15 రోజులు అవుతున్న అందని వైనం..!
- ఇచ్చలవిడిగా హోటల్స్ కు రెండు మూడు సరఫరా..!
- ఏంటని ప్రశ్నిస్తే నిర్వాహకుల దురుసు సమాధానం..!
- కళ్లకు కట్టినట్టు అధికారుల పర్యవేక్షణ లోపం..!
- గోదాముకు ఎన్ని కనెక్షన్‌లు, బుకింగ్స్ ఎన్ని, సరఫరా ఎన్ని తెలుపాలని డిమాండ్

వంట గ్యాస్ కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా నల్గొండ జిల్లా వేములపల్లి మండలం గ్రామాల ప్రజలు గ్యాస్ లేక ఒకపూట పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. శెట్టిపాలెం ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు ఇష్టారీతిన గ్యాస్ విచ్చలవిడిగా దొడ్డిదారిన అమ్ముకుంటున్న అధికారులు పట్టించుకోకపోవడం మమ్ములను ఆవేదనకు గురిచేస్తుందని వాపోతున్నారు. మంగరవారం క్రైమ్ మిర్రర్ ప్రతినిధితో వారి యొక్క గోడును, ఆవేదనను చెప్పుకున్నారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా చేస్తుంటారు. కాని గ్యాస్ బుక్ చేసి 15 రోజులు గడిచిన డెలీవరి చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు.

క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:




02




## ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాలి

02

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఎఫ్ఎల్ఎన్ చైల్డ్ రీడ్స్ ద్వారా పఠనంలో గణనీయమైన పురోగతి
- ఉపాధ్యాయుల కృషి ఫలితం 29 వేల మంది విద్యార్థులకు పఠన నైపుణ్యాలు
- ఇండిపెండెన్స్ డే నాటికి వంద శాతం లక్ష్యం సాధించాలి
- చదవడం, అర్థం చేసుకోవడం, ప్రవాహంగా మాట్లాడడం కీలకం
- ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎఫ్ఎల్ఎన్ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## మాదిగలకు వాటా ఇవ్వకపోతే

# ఉద్యమం తప్పదు!


కుల గణన షాక్ – నిజం బయటపడింది.
9% రిజర్వేషన్‌పై మాదిగల మండిపాటు
పేదరికంలో ముందున్న మాదిగలు – ప్రభుత్వాలు మౌనం ఎందుకు?
ఇప్పుడే నిర్ణయం తీసుకోండి – సీఎం పై ఒత్తిడి పెరుగుతోంది
అధికారాల్లో చోటు లేదు – ఇది స్పష్టమైన అన్యాయం!
మంద క్రిష్ణ మాదిగ కు పూలే కమిటీలో స్థానం, మాదిగల గర్వకారణం
ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బుచ్చేంద్ర మాదిగ

# శెట్టిపాలెం ఇండియన్ గ్యాస్ గోదాములో అంతా గోల్ మాల్..!

ఎందుకు డెలివరి చెయ్యడం లేదు ఏంటని ప్రశ్నిస్తే మా దగ్గర లేవు మా ఇష్టం ఏం చేసుకుంటారో చేసుకోండంటూ దురుసుగా సమాధానం చెబుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. అంతే కాకా మా కళ్లముందనే హోటళ్లకు విచ్చలవిడిగా తరలిస్తున్నారని ఆవేదన చెందారు. గ్యాస్ లేక ఒక పూట వంటచేసుకోవడం గగనమవుతుందని ఒక పూట పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందుతున్నారు. హోటళ్లకు వాణిజ్య సిలిండర్‌లు అందించాల్సి ఉండగా వారికి ఎక్కువ రేట్లకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటు ప్రజలను ఇబ్బందులకు గురి చ్చున్నారని ఆవేదన చెందుతున్నారు.

**గ్యాస్ గురించి అడిగితే దిక్కు ఉన్న కాడ చెప్పుకో...**

గ్యాస్ కోసం బుక్ చేసి 15 నుంచి 20 రోజులు గడుస్తున్న గ్యాస్ డెలివరి చేయడం లేదు. దీంతో వినియోగదారులు ఇండియన్ గ్యాస్ నిర్వాహకులను అడిగితే డెలివరీ మేము చెయ్యము డెలివరీ చెయ్యడం వద్దు అన్నారు మా అధికారులు మిరే ఏజెన్సీ వద్దకు రండి అంటూ చెబుతున్నారు. తీరా గోదాం వద్దకు వెళ్లి అడితే పొంతనలేని సమాధానం చెప్తున్నారు,..ఏంటని ప్రశ్నిస్తే మా దగ్గర లేవు... ఏం చేసుకుంటారో చేసుకోండంటూ దురుసుగా సమాధానం చెబుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. మా కళ్లముందనే హోటళ్లకు విచ్చలవిడిగా తరలిస్తున్నారని ఆవేదన చెందారు. గ్యాస్ లేక కడుపుకు సరైన వంట కూడ చేయలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. నిర్లక్ష్యమైన సమాధానాలు చెబుతూ దొంగచాటున గ్యాస్ సిలిండర్లు ఎక్కువ ధరకు విక్రయిస్తున్న శెట్టిపాలెం ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంతేగాకుండా గోదాముకు ఇండియన్ గ్యాస్ కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి... ఎన్ని బుక్ అవుతున్నాయి...ఎన్ని సరఫరా చేస్తున్నారు... అన్న వివరాలు తెలుపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.




**కొట్టచ్చినట్లు అధికారుల నిర్లక్ష్యం...**

వేములపల్లి మండలంలోని ప్రజలు గ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని పేర్కొంటున్నారు. శెట్టిపాలెం ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు ఇష్టారీతిన గ్యాస్ విచ్చలవిడిగా దొడ్డిదారిన అమ్ముకుంటున్న అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. గ్యాస్ గోదాములో ఇంతా గోల్ మాల్ జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. వాణిజ్య సిలిండర్‌లు హోటళ్లకు సరఫరా చేయాల్సి ఉండగా వంట గ్యాస్ సిలిండర్‌లను విక్రయిస్తున్న అధికారుల పర్యవేక్షణ లోపం కళ్లకు కట్టినట్లు కనిపిస్తోందని పలువురు పేర్కొంటున్నారు. కాసులకు కక్కుర్తి పడి మామూళ్ల మోజులో పట్టించుకుంటలేరనే విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. ఏదేమైన అక్రమ గ్యాస్ డెలివరీ దందాను అరికట్టి పేదలకు వంట గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# మాదిగలకు వాటా ఇవ్వకపోతే ఉద్యమం తప్పదు!

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్:** రాష్ట్రంలో మాదిగల జనాభా శాతానికి అనుగుణంగా 10 నుండి 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మంజీరా హోటల్‌లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా 10.3 శాతంగా నమోదైందని, అందుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణలో కూడా అదే స్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. మంద కృష్ణ మాదిగ గత 12 సంవత్సరాలుగా మాదిగల జనాభాపై చేసిన ప్రకటనలు కుల గణన నివేదిక ద్వారా నిజమయ్యాయని తెలిపారు. గతంలో 9 శాతం రిజర్వేషన్లను స్వాగతించిన వారు మాదిగలకు అన్యాయం చేశారని విమర్శించారు. మాదిగలు రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వర్గం మాత్రమే కాకుండా, భూమిలేని నిరుపేదలు, దినసరి కూలీలలో కూడా అధికంగా ఉన్నారని, ఇది వారి సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. గత దశాబ్దాలుగా మాదిగల అభివృద్ధికి ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రభుత్వం మాదిగల పేదరిక నిర్మూలన కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వ భూములను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని రకాల ప్రభుత్వ ఉద్యోగాల్లో 11 శాతం వాటా కేటాయించాలని కోరారు. శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభ మరియు నామినేటెడ్ పోస్టుల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల కమిటీలో ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగను సభ్యుడిగా నియమించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద గీత మాదిగ, గంధగల వీరయ్య, ముక్కగల్ల కవిత మాదిగ, వెలమల ప్రమోద్ మాదిగ, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, బూడిద నవాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# చిరు వ్యాపారులకు చుక్కలు బడా బాబులతో లెక్కలు!

క్యూర్ పరిధిలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు ప్రక్రియ 'చట్టం' అందరికీ సమానం అన్న సూత్రానికి విరుద్ధంగా సాగుతోంది.. సామాన్యుడు రోడ్డు పక్కన చిన్న డబ్బా పెట్టుకుంటే బుల్డోజర్లు దింపే అధికారులు, అదే ఫుట్‌పాత్‌ను పార్కింగ్ స్థలంగా మార్చుకున్న బడా వాణిజ్య సముదాయాల జోలికి వెళ్లడం లేదు..గడిచిన కొద్ది రోజులుగా ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు పేరుతో సాగుతున్న 'స్పెషల్ డ్రైవ్' చర్చనీయాంశంగా మారాయి. రోడ్డు పక్కన తోపుడు బండ్లు, చిన్న చిన్న డబ్బాలు పెట్టుకుని జీవించే వారిపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ముందస్తు నోటీసులు లేకుండానే బుల్డోజర్లతో వారి సామాగ్రిని ధ్వంసం చేస్తూ సామాన్యుల ఉపాధిని దెబ్బ తీస్తున్నారు. కానీ అదే రహదారిపై భారీ విస్తీర్ణంలో ఉన్న వాణిజ్య సముదాలు (కమర్షియల్ కాంప్లెక్స్‌లు), మల్టీప్లెక్స్‌లు షోరూంల సంగతి వచ్చే సరికి అధికారుల వేగం మందగిస్తోంది. అనేక భవనాలు తమ సెల్లార్ పార్కింగ్‌ను గోదాములుగా మార్చుకుని కస్టమర్ల వాహనాలను ఫుట్‌పాత్‌లపైనే పార్కు చేయిస్తున్నా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదు.బడా వ్యాపారుల వద్ద 'చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం, పేదలపై మాత్రం బుల్డోజర్లతో విరుచుకుపడుతుండడం వెనుక భారీ స్థాయి మామూళ్ల దందాతో కూడిన ద్వంద్వ నీతి ఉందనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. రద్దీగా ఉండే రోడ్లు, నడక దారులను ఆక్రమించి అక్రమంగా వెలిసిన దుకాణాలు, నిర్మాణాలు, తోపుడు బండ్లను నిర్ధాక్షిణ్యంగా తొలగించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఫుట్ పాత్ ల ఆక్రమణలపై హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం ఈ మేరకు తాజా సర్క్యులర్ (నెం. 999/టీపీఎస్ /హెచ్‌ఓ /జీహెచ్ఎంసీ/ 2026/ 236) విడుదల చేసింది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు మార్జిన్లను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తక్షణమే తొలగించి, ఫుట్ పాత్‌లను వాటి అసలు స్థితికి తీసుకురావాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. అక్రమారులపై కఠినంగా వ్యవహరించాలని, భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. పేదవాడికి ఒక రూల్ బడాబాబులకు మరో రూలా? అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి పక్షపాతం లేకుండా ఆక్రమణలన్నింటినీ తొలగించాలన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి. పేదలపై బుల్డోజర్లను పంపిస్తూ.. మామూళ్ల మత్తులో బడా వ్యాపారస్తుల విషయంలో చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. క్యూర్ (జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ) పరిధిలో ఫుట్‌పాత్ వ్యాపారులపై ట్రాఫిక్ పోలీసులు ఇటూ జీహెచ్ఎంసీ విభాగాలు విరుచుకుపడుతున్నాయి. అయితే అదే రీతిలో పలు వ్యాపార సంస్థలు సైతం ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పాదచారులకు, వాహనాలకు ఇబ్బందులు కల్గించే విధంగా ఇబ్బందులు కల్గిస్తున్నా అలాంటి విషయంలో ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి వ్యాపార సంస్థల నుంచి కొందరు ట్రాఫిక్ పోలీసులు నెలవారి మామూళ్లు కూడా తీసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.తెలంగాణ సమాచారం పలు వ్యాపార సంస్థలు తమ దుకాణాలకు వచ్చే వినియోగదారులు వాహనాలు పార్కింగ్ చేసుకునే సౌకర్యాలు కల్పించడం లేదు, అలాంటి వారు రోడ్లపైనే వాహనాలు పార్కింగ్ చేస్తుంటారు. ఇదంతా ఒక ఎత్తయితే మరికొందరు ఏకంగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించేసి పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వీటికి తోడు మరికొందరు ఇంకో అడుగు ముందుకేసి తమ దుకాణాల ముందున్న ఫుట్‌పాత్‌లపై ఏకంగా వ్యాపారాలు కూడా చేస్తున్నారు. ప్రధానంగా చార్మినార్, గోల్కొండ, రాజేంద్రనగర్, ఖైరతాబాద్, ఎల్బీనగర్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి తదితర జోన్లలో ఈ పరిస్థితి ఉంది. రోజు వారి జీవనోపాధి కోసం ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసుకునే వారిపై విరుచుకుపడుతున్న ప్రభుత్వం యంత్రాంగం ఫుట్‌పాత్‌లను వ్యవస్థీకృతంగా ఆక్రమించుకొని వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

# కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు....!

గొల్లపల్లి మండలం నుంచి 4 వేల మంది తరలిరావాలని పిలుపు.జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లోకి రావడం శుభపరిణామం.ఈ నెల 20వ తేదీన జరగనున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు. సభా ఏర్పాట్లపై ఆయన గొల్లపల్లి మండలంలో పార్టీ ముఖ్య నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గొల్లపల్లికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ.. కేసీఆర్ బహిరంగ సభను లక్ష మంది జనసమీకరణతో భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభకు గొల్లపల్లి నుంచి చాలా మంది పాల్గొనేలా నాయకులు లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలని సూచించారు. సభ రోజున నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి సకాలంలో మీటింగ్‌కు చేరుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.



కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో తన జీవితాంతం పనిచేసిన అధికార పార్టీ సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి గారు సైతం బీఆర్ఎస్ లోకి చేరడం శుభపరిణామం అని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న బహిరంగ సభను విజయవంతం చేసే దిశగా స్థానిక బీఆర్ఎస్ నాయకులకు ఆయన పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

# తేజస్వి సూర్యకు మతిభ్రమించింది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజీనామా చేయాలి పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోలుస్తారా? అడ్డుకోలేని తెలంగాణ బీజేపీ ఎంపీల తీరు సిగ్గుచేటు రేపిస్టులను పెంచి పోషిస్తున్న పార్టీ బీజేపీ టాపిక్ డైవర్ట్ చేస్తున్న 'ట్విట్టర్ టిల్లు' కేటీఆర్ బీజేపీ, బీఆర్ఎస్ లపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ.తెలంగాణ ఏర్పాటును అవమానిస్తూ పార్లమెంట్ సాక్షిగా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ మొదటి నుంచీ తెలంగాణకు బద్ధ వ్యతిరేకి అని, ఆ పార్టీ నేతలు పదే పదే తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా 'ట్విట్టర్ టిల్లు' అంటూ సంచలన విమర్శలు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీరును తీవ్రంగా ఎండగట్టారు.

**ఆ మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి..**

తెలంగాణ ఏర్పాటును భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం పట్ల వంశీకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సభలో పెట్టిన బిల్లు ఏంటి? తేజస్వి సూర్య మాట్లాడుతున్నది ఏంటి? ఆయనకు మతి తప్పి మాట్లాడుతున్నారు. ఒక బీజేపీ ఎంపీ పార్లమెంట్‌లో తెలంగాణను అంతగా అవమానిస్తుంటే, అక్కడే ఉన్న తెలంగాణ బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కనీసం అడ్డుకునే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటు. వీరికి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కంటే పదవులే ముఖ్యమా? వీరు తక్షణమే తమ మంత్రి పదవులకు రాజీనామా చేయాలి" అని సూటిగా డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ మొదలుకొని ఆ పార్టీలోని కీలక నేతలంతా అనేక సందర్భాల్లో తెలంగాణను అవమానించారని, తెలంగాణకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. రేపిస్టుల



రక్షణ సమితిగా బీజేపీ..మహిళల హక్కుల గురించి మాట్లాడే నైతిక అర్హత బీజేపీకి లేదంటూ ఎంపీ వంశీకృష్ణ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. "రేపిస్టులకు టికెట్లు ఇచ్చి చట్టసభలకు పంపుతున్న నీచ చరిత్ర బీజేపీది. హత్రాస్, ఉన్నావ్ అత్యాచార దోషులను పార్టీలో చేర్చుకుని, వారిని రక్షించిన ఘనత ఆ పార్టీకే దక్కుతుంది. స్వామ్రాట్ చౌదరి లాంటి రేపిస్టులను ప్రోత్సహించే బీజేపీ నేతలు మహిళల హక్కుల గురించి మాట్లాడటం ఈ శతాబ్దపు అతిపెద్ద జోక్" అని ఎద్దేవా చేశారు.

ఈ వివాదంలో బీఆర్ఎస్ మైలేజ్ కోసం ఆరాటపడుతోందని వంశీకృష్ణ విమర్శించారు. "ట్విట్టర్ టిల్లు కేటీఆర్ ఈ అంశంలో కూడా టాపిక్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడు. ఎవరో మాట్లాడితే వీళ్ళు ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణను ఇచ్చింది, తెలంగాణ కోసం ప్రాణాలొడ్డి పోరాడింది, ఇప్పుడు ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణ ఏర్పాటులో బీజేపీ పాత్ర శూన్యం. కేటీఆర్‌కు దీనిపై మాట్లాడే అర్హత లేదు," అని ఆయన తేల్చిచెప్పారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేటీఆర్ సోషల్ మీడియాలో ఆరాటపడుతున్నారని విమర్శించారు.

# రోడ్డు భద్రత వారోత్సవాలలో కళాకారులకు సన్మానం

**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పోలీస్ శాఖ,నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో, తలపెట్టిన రోడ్డు ప్రమాదాల నివారణ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులకు పిట్లం మండల కేంద్రానికి చెందిన యాదగిరి మెడికల్ యజమాన్యం ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా యాదగిరి మెడికల్,హాస్పిటల్ యాదగిరి కళాకారులకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని టవల్స్ కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి,బాన్సువాడ సిఐ తిరుపయ్య,ఎస్సై ఆంజనేయులు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.





## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు అవగాహన


**నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు.**

**నాంపల్లి(క్రైమ్ మిర్రర్):** రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు స్థానిక ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి డ్రైవర్ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. వాహనదారులు తమ వెంట ఎప్పుడూ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు, వాహనానికి సంబంధించిన ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే సకాలంలో ఇన్సూరెన్స్‌లను పునరుద్ధరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడటం వంటివి అత్యంత ప్రమాదకరమని, ఇవే ప్రధానంగా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తున్నాయని అన్నారు.. వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ, తమ కోసం ఇంట్లో వేచి చూసే కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. సమాజ రక్షణలో భాగంగా తమ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో నాంపల్లి ఎస్ఐ లింగారెడ్డితో పాటు, పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## తేజస్వి సూర్య తెలంగాణా ప్రజలకు క్షమాపణలు చెప్పాలి



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనార్టీ నాయకుడు మహమ్మద్ రహీం షరీఫ్ మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాల్లో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ను పాకిస్తాన్ తో పోల్చడం సరైంది కాదు.ఇది అతని అవగాహన లేని తనానికి నిదర్శనం ఆరు దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ఆంధ్ర దోపిడి కి వ్యతిరేకంగా ఆత్మగౌరవం కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించుకున్నా రు, నీళ్లు నిధులు నియామకాల కోసం ఎంతో రక్తతర్పణ చేశారు.1969 తొలి దశ ఉద్యమంలో 369 మర వీరుల త్యాగాలు మాలి దశ ఉద్యమం లో 1200 అమరవీరుల బలి దానంతో వచ్చిన తెలంగాణను పా కిస్తాన్ తో పోల్చడం తేజస్వి సూర్య సిగ్గులేని, అవగాహన లేని తనానికి నిదర్శనం, తెలంగాణ రాష్ట్రం ఏడ ల బిజెపి వైఖరి ఇదేనా దీనిపై బిజెపి పార్టీ సమాధానం చెప్పాలి.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తేజస్వి సూర్య వెంటనే క్షమాపణలు చెప్పాలి ఎంపీ తేజస్వి సూర్య క్షమాపణలు చెప్పే దాకా తెలంగాణ ప్రజలు వదిలే ప్రసక్తి లేదని డిమాండ్ చేస్తున్నాం.




# రియల్ ఎస్టేట్ పేరుతో భారీ మోసం..

**150 కోట్ల కుంభకోణంలో**

**ప్రధాన నిందితుడు రమావత్ మధు అరెస్ట్.**

**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ కేంద్రంగా సాగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా గుట్టును, సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు రట్టు చేశారు. అధిక లాభాలు, నెలవారీ ఆదాయం అంటూ ఆశ చూపి, అమాయక ప్రజల నుండి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన 'శుభక్షేత్ర వెంచర్' నిర్వాహకుడు, రమావత్ మధును పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. మియాపూర్‌లో కార్యాలయం ఏర్పాటు చేసిన నిందితుడు, ఐదు లక్షలు పెట్టుబడి పెడితే, సంగారెడ్డి జిల్లా దామరగిద్దలో 102 గజాల ప్లాట్ ఇవ్వడమే కాకుండా, 42 నెలల పాటు నెలకు 25 వేల చొప్పున ఆదాయం చెల్లిస్తామని నమ్మబలికాడు. ఈ ఆకర్షణీయమైన స్కీమ్ చూసి నమ్మి పెట్టుబడి పెట్టిన దాదాపు, 31 మంది బాధితుల నుండి సుమారు 6.58 కోట్లు వసూలు చేసి, ఆ తర్వాత ప్లాట్లు రిజిస్టర్ చేయకుండా మొహం చాటేశాడు. బాధితులు తమ డబ్బు తిరిగి అడగగా వారిని బెదిరింపులకు గురిచేసినట్లు సమాచారం అందింది. గతంలో 'గోకులానంద ఇన్ఫ్రా' పేరుతో దాదాపు 150 కోట్ల మోసానికి పాల్పడి, సీఐడి విచారణ ఎదుర్కొంటున్న మధు, మళ్ళీ కొత్త పేరుతో ఈ దందాకు తెరలేపాడు. ప్రముఖ గాయని మంగ్లీ పేరుతో ఉన్న పాత వివాదాల్లో కూడా, ఇతని ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ఈ స్కామ్‌లో మరెవరి ప్రమేయం ఉందనే, కోణంలో లోతుగా విచారణ జరుపుతున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే ఇలాంటి మోసపూరిత స్కీమ్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలు నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ శానవాజ్ ఖాన్, డి.ఎస్.పి వెంకట్ రెడ్డి లు పట్టణంలోని బిఈడి కళాశాల నుండి దేవరకొండ రోడ్డు వరకు ప్రధాన కూడళ్లు మహబూబ్ నగర్ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తాను పరిశీలించారు. నేషనల్ హైవే డిఈ సుమిత్ తో కలిసి రోడ్ నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షేక్ మైముద్, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, కౌన్సిలర్ చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.




# ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక డిమాండ్ల పరిష్కారమే ధ్యేయంగా!

- రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాలలో టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేత.

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 17(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ టీజీఈ జేఏసీ పిలుపులో భాగంగాటీజీఈజేఏసీ మండల ఇంచార్జ్ బి. మమత నాయబ్ తహసిల్దార్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ నారాయణపురం, యాదాద్రి భువనగిరి జిల్లా కి వినతిపత్రం అందించడం జరిగిందని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మిక డిమాండ్ల పరిష్కారమే లక్ష్యంగా టీజీఈజేఏసీ ప్రకటించిన కార్యచరణలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరారు. టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళిన అనేక సమస్యలలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ఇంకా అనేక సమస్యలు, నేటికి పెండింగ్‌లోనే ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. జూన్ 2వ తేదీ నాటికి ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రతినిధులు అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. 2026 జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలుతో పాటు పెండింగులో ఉన్న ఐదు డీఏలను



విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ వేసి తర్వాత నియామకమైన ఉద్యోగులకు వెంటనే ఓపీఎస్ విధానమును అమలు చేయాలని కోరారు. గతంలో ప్రభుత్వం తో చర్చలు జరిపిన సందర్భంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన 64 డిమాండ్లను వెంటనే పరిష్కరించి ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సయ్యద్ జుబెరుద్దీన్, కట్ట పాండు, వెంకటేష్, ఎంపిఎస్ఓ , జూనియర్ అసిస్టెంట్స్ నిర్మల, ఆర్ఏ సుజాత, రేణుక ,గ్రామ పాలన అధికారులు శ్రీను, నరసింహ, రాము, బాలరాజు, పుండరీకం, పరుశరాములు రాధ, రాధ, టీఎస్యుటిఎఫ్ జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు యం. రామకృష్ణ రెడ్డి , గోపి ప్రభాకర్ , వంశీ కృష్ణ , బిక్షం రెడ్డి, రేగాట్టే రమాదేవి, రజిని దేవి. మధురి , రాము చలపతి రెడ్డి అనిల్ రెడ్డి, శ్రీనివాస్ నాగరాణి టీజీ జిల్లా నాయకులూ దాసరి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కు టీజీఈ జేఏసీ వినతి

- పీఆర్సీ, పెండింగ్ బిల్లులు, ఆరోగ్య కార్డులు, ఓపీఎస్ పై తక్షణ చర్యల డిమాండ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసీల్దార్ రామ్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీజీఈ జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 206కు పైగా సంఘాలు నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దశలవారీ ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్రంలోని 33 జిల్లాలు, హైదరాబాద్ సచివాలయం సహా అన్ని మండల, డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నాలుగు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. పాత పెన్షన్ ను పునరుద్ధరించాలని రెండవ పీఆర్సీ కమిషన్ నివేదికను వెంటనే విడుదల చేసి, జూన్ 2లోపు 51 శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని కోరారు. పీఆర్సీ కాలాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పొడిగించవద్దని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.13 వేల కోట్ల బిల్లులను ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా విడుదలవుతున్న నిధులు సరిపోవడం లేదని, రిటైర్ అవుతున్న ఉద్యోగుల బకాయిలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఆరోగ్య కార్డుల అమలులో ఆలస్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ఈహెచ్ఎస్ విధి విధానాలను




రూపొందించి, మే 1 నుండి వైద్య సేవలు అందించాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) పునరుద్ధరించాలని, 2004కు ముందు నియామకాలు పొందిన ఉద్యోగులకు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించకపోతే దశలవారీ ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని టీజీఈజేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి టీ గురవయ్య, అధ్యక్షులు జ్యోతి, జిల్లా నాయకులు పద్మ, అరవింద్ కుమార్, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి టీ సురేష్, టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బీ రామారావు, పిఆర్టియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసరావు, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు టీ గోవిందరావు, ఎస్టియు ప్రెసిడెంట్ ఎం సత్యనారాయణ, పెన్షనర్ల సంఘ బాధ్యులు ఈ రంగారావు, వల్లంచెట్ల భాస్కరరావు, సిహెచ్ భాస్కర్ రెడ్డి, కార్మిక సంఘ అధ్యక్షులు ఏటుకూరి రామారావులతో పాటు జాయింట్ యాక్షన్ సభ్యులు పాల్గొన్నారు.




## మలక్ పేట్ యశోద ఆసుపత్రిలో...

**అత్యాధునిక హియరింగ్ ఇంప్లాంట్‌తో బాలికకు వినికిడి పునరుద్ధరణ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మలక్ పేట్ యశోద ఆసుపత్రి వైద్యులు అరుదైన ఘనత సాధించారు. వినికిడి లోపం ఉన్న ఎనిమిది సంవత్సరాల బాలికకు శస్త్ర చికిత్స ద్వారా వినికిడి పునరుద్ధరణ చేశారు. శస్త్ర చికిత్సకు సంబంధించి డాక్టర్ రఘుకుమార్ ఎస్సీహెచ్ కల్వకుర్తిలోని యుటిఎఫ్ భవన్లో శు క్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పిల్లల్లో వినికిడి లోపం సమయానికి గుర్తించకపోతే మాటల అభివృద్ధి, చదువు, సామాజిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మైక్రోటియా వంటి పరిస్థితుల్లో బయటి చెవి సరిగా అభివృద్ధి చెందకపోవడం వల్ల వినికిడి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో, కల్వకుర్తికి చెందిన 8 ఏళ్ల బాలికకు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డా. రఘు కుమార్ ఆధ్వర్యంలోని వైద్య బృందం అత్యాధునిక బోన్ కన్డక్షన్ హియరింగ్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. కుడి చెవిలో మైక్రోటియా కారణంగా వినికిడి లోపంతో బాధపడుతున్న బాలికకు ఈ శస్త్రచికిత్స ద్వారా వినికిడి పునరుద్ధరణకు మార్గం సుగమమైందన్నారు. గుండె ఆపకుండా చేసే బైపాస్‌ల తరహాలోనే, ఈ మినిమల్లీ ఇన్వేసివ్ విధానంలో శబ్ద తరంగాలను నేరుగా అంతర్గత చెవికి చేరేలా చేసి, బయటి చెవి లోపాన్ని అధిగమించేలా వైద్యులు చికిత్స అందించారు. శస్త్రచికిత్స అనంతరం బాలికను ఐసీయూ పర్యవేక్షణలో ఉంచి, దశలవారీగా కోలుకునేలా చేశారు. కొద్ది రోజుల్లోనే బాలిక ఆరోగ్యం మెరుగుపడి స్థిర స్థితికి చేరుకుందనీ చెప్పారు. సమయానికి చికిత్స, ఆధునిక సాంకేతికత, నిపుణుల సమన్వయం వల్ల ఇలాంటి పిల్లల వినికిడి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించవచ్చని యశోదా ఆసుపత్రి వైద్యబృందం తెలిపింది. క్లిష్టతరమైన ఇ.ఎన్.టి వ్యాధుల చికిత్సలో తమ ఆసుపత్రి అత్యాధునిక సదుపాయాలతో ముందంజలో ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

## మాతృదేవోభవ ఆశ్రమ భవన నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ భారీ సాయం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మాతృదేవోభవ అనాధ ఆశ్రమ నూతన భవన నిర్మాణానికి తెలంగాణా మిషన్ భగీరథ కార్పోరేషన్ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నూతన భవన నిర్మాణంలో భాగంగా మొదటి అంతస్తు స్లాబ్ కోసం 12 లక్షల వ్యయంతో రెడిమిక్స్ ను విరాళంగా అందించి గొప్ప మానవత హృదయాన్ని చాటారు. ఈ కార్యక్రమనికి మాజీ ఐ.పి.ఎస్ డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథి గా హాజరై స్లాబ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి ఏదిక్కులేని అనాధలు, మానసిక వికలాంగులను చేరదీసి అన్ని తానై వారి బాగోగులు చూస్తూ వారికి అన్నిరకాల వసతులను కల్పిస్తూ కంటికి రెప్పల కాపాడుతు పదిమందికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. అదే విధంగా దాతలు పెద్దమనస్సుతో స్పందించి భవన నిర్మాణ కార్యక్రమంలో తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

# పిట్లం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

**ప్రతి ఒక్కరూ తప్పక హెల్మెట్ ధరించాలి:బాన్సువాడ డిఎస్పి విట్టల్ రెడ్డి**




**పిట్లం క్రైమ్ మిర్రర్ న్యూస్:** పిట్లం మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పోలీసు శాఖ మరియు నేషనల్ హైవే అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసరంగా ప్రాణాలు కాపాడే సీపీఆర్ ప్రక్రియపై విద్యార్థులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.ఆపదలో ఉన్న వారికి ప్రాథమిక చికిత్స ఎలా అందించాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు.ఈ సందర్భంగా పోలీసు కళాజాత బృందం తమ ఆటపాటలతో అలరించడమే కాకుండా,ట్రాఫిక్ నియమాలను పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు.రోడ్డు భద్రతపై వారు పాడిన పాటలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశాయి.ఈ సందర్భంగా బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,అతి వేగం ప్రమాదకరమని,ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ను ధరించాలని,వేసవి సెలవులు సమిపిస్తున్న వేళ విద్యార్థుల తల్లిదండ్రులు మైనర్లకు,ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని,మద్యం తాగి వాహనాల నడపవద్దని హెచ్చరించారు.అనంతరం సీఐ తిరుపయ్య,ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ....ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ.మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.కార్యక్రమం చివరలో సమాజానికి నిరంతరం సమాచారాన్ని అందించే మీడియా ప్రతినిధులకు పోలీసు శాఖ తరపున హెల్మెట్లను పంపిణీ చేశారు.ప్రయాణాల్లో భద్రత ప్రతి ఒక్కరికీ అవసరమని అధికారులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్,ఉప సర్పంచ్ ఆవేజ్,ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,డిసీసీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి,నాయకులు రామ్ రెడ్డి,మోహన్ రెడ్డి,ఇమ్రోజ్,శపథం రెడ్డి,ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదు

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి**

**తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలి: కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని కించపరిచే విధంగా పార్లమెంట్‌లో వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కడ్తాల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోసు రవి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, కల్వకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు షాబుద్దీన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అనేది ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్నదని, అలాంటి పవిత్రమైన ఉద్యమాన్ని అవమానించే విధంగా మాట్లాడటం అసహనీయమని తెలిపారు. విద్యార్థుల పోరాటంతో, అమరుల త్యాగఫలంతో, కళాకారుల గొంతుకతో, సామాజికవేత్తల మార్గదర్శనంతో నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన తేజస్వి సూర్య వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని అదే పార్లమెంటులో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తన పార్లమెంటు సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు సమర్థిస్తూ వత్తాసు పలికిన బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని తెలంగాణ ప్రజలు క్షమించరని అన్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కర్రోళ్ళ రమేష్, వార్డ్ సభ్యులు భాను కిరణ్, విజయరాథోడ్, నాయకులు ఎర్రోళ్ళ శ్రీకాంత్, గంజి చంద్రశేఖర్, గండికోట మహేందర్, నీలం శ్రీకాంత్, ప్రవీణ్ గౌడ్, లక్ష్మణ్, సందీప్, శివ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా కొత్తపేట డివిజన్లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పవన్ కుమార్**



**ఎల్బీనగర్ ఏప్రిల్ 17 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** అమావాస్య సందర్భంగా బిజెపి నాయకులు ఊరెళ్ళి రామకృష్ణ ఆధ్వర్యంలో కమర్షియల్ టాక్స్ కాలనీ, మైసమ్మ దేవాలయం వద్ద మోహన్ నగర్లో శ్రీ సేవా సమితి ఆధ్వర్యంలో ఉపేందర్ సింగ్ ఠాకూర్ మరియు మారుతి నగర్ లో నవీన్ చారి మరియు వారి మిత్ర బృందం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అభినందించారు. సమాజంలో సేవా భావం పెంపొందించేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర మరియు బిజెపి నాయకులు సురేందర్, గట్టు మహేష్ కుమార్ స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను విజయవంతం చేశారు.



# వేములపల్లి పోలీస్ స్టేషన్ లో పురాతన విగ్రహం..!

- 13వ శతాబ్దానికి చెందిన ధ్వారా పాలకుడి విగ్రహం
- కొత్తతెలంగాణ చరిత్ర అన్వేషణ బృందం సభ్యుడు "రాగి మురళి" వెల్లడి

**క్రైమ్ మిర్రర్, వేములపల్లి ప్రతినిధి:** వేములపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో 13వ శతాబ్దం కాకతీయ కాలంనాటి ధ్వారాపాలకుడి విగ్రహాన్ని కొత్తతెలంగాణ చరిత్ర అన్వేషణ బృదం సభ్యుడు "రాగి మురళి" గుర్తించాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం తో శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో వున్న విగ్రహాన్ని పరిశీలించి విశ్రాంత పురావాస్తు అధికారి డా, ఈమని శివానాగిరెడ్డి తో మాట్లాడి వివరాలు తెలియచేసారు. ఈ విగ్రహం శివాలయాలముందర వుండే ధ్వారాపాలకుడిది అని అన్నారు ఈ విగ్రహం పూర్తిగా తయ్యారు అవకుండా అంసంపూర్తిగా వుంది అని అన్నారు. పోలీస్ స్టేషను లోవున్న పురాతన చారిత్రక విగ్రహానికి మండపం ఏర్పాటు చేసి పరిరక్షించడం అభినందనీయం అని అన్నారు. తెలంగాణలో ప్రతిగ్రామంలో మనకు తెలవని చారిత్రకమైన ఆనావాలు కనపడుతాయాని వాటి మీద అవగాహనలేక చారిత్రక అనావాల్లను ధ్వంసం చేస్తుండటంతో చరిత్ర అనావాల్లు కనుమరుగు అయ్యే పరిస్థితులు కనప డుతయన్నాయని ప్రతి పౌరుడు చారిత్రక ఆధారాలను కాపాడుకోవాల్సిన భాధ్యత తీసుకోవాలని సూచించారు. మానవ జీవిత పరిణామక్రమానికి కాలనుగుంగా జరిగే మార్పులను సంస్కృతి సంప్రదాయలను బౌషత్తుతరాలకు తెలియచేసే నీర్జీవమైన చారిత్రక అధారాలు ఇవి అని అన్నారు.

## మీర్పేట్ పీఎస్ ఇన్స్పెక్టర్గా శోభన్ శు భాకాంక్షలు తెలిపిన సిద్దల బీరప్ప

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా శోభన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కార్పొరేటర్ లార్డ్స్ బీరప్ప. ఈ సందర్భంగా మీ పదవీ కాలంలో శాంతిభద్రతల పరిరక్షణలో కొత్త ఒరవడి సృష్టించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నానని బీరప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్లు శరన్ బసప్ప, కరుణాకర్ యాదవ్, శ్రీశైలం, మహేష్, సిద్దాల మహేష్, బాలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ప్రజల సురక్షిత ప్రయాణం కోసం అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

-ఎన్.హెచ్.ఏ.ఐ అధికారికి వినతిపత్రం అందజేత...

-మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్,ఏప్రిల్ 17,క్రైమ్ మిర్రర్ :** ప్రయాణికులకు సురక్షిత మార్గాన్ని కల్పించడానికి, ట్రాఫిక్ సమస్యలను తగ్గించడానికి బస్టాండ్ వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని మునుగోడు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎన్. హెచ్.ఎ.ఐ అధికారిని స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రానికి అందజేశారు. ఎన్.హెచ్.ఏ.ఐ ప్రాంతీయ అధికారిని కలిసి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులపై కీలక సూచనలు చేశారు. చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి,వ్యాపార రంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుత ప్రణాళికలో ఉన్న ఆర్ ఈ వాల్స్ మరియు వి యుపిల స్థానంలో పిలర్లపై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ పరిధిలో రహదారి పక్కన విస్తృతంగా నివాసాలు, వ్యాపార సంస్థలు ఉన్నాయని తెలిపారు. ఆర్ ఇ వాల్స్ వల్ల నివాస ప్రాంతాలు మరియు వ్యాపారాల మధ్య విభిన్నత ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పిలర్లపై ఎలివేటెడ్ నిర్మాణం చేస్తే పట్టణానికి అనుకూల వాతావరణం, సులభ రవాణా మరియు వ్యాపార కార్యకలాపాలకు మద్దతు లభిస్తుందని వివరించారు. ప్రత్యేకంగా బస్టాండ్ ప్రాంతంలో ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండటాన్ని దృష్టిలో ఉంచుకొని, అక్కడ అండర్పాస్ ఏర్పాటు చేయాలని ఆయన ముఖ్యంగా కోరారు. ఇది ప్రయాణికులకు సురక్షిత మార్గం



కల్పించడమే కాకుండా ట్రాఫిక్ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే ప్రజల నుంచి కూడా ఎలివేటెడ్ కారిడార్ మరియు అండర్పాస్ ఏర్పాటుకు విస్తృతంగా అభ్యర్థనలు వస్తున్నాయని తెలిపారు. అందువల్ల చౌటుప్పల్ పట్టణ అభివృద్ధి భాగంలో ఈ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ అఫ్ ఇండియా అధికారులను ఆయన కోరారు. అధికారులు సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ తాడూరి పరమేష్, కౌన్సిలర్లు కొయ్యడ శేఖర్ గౌడ్,ఊదరి యాదయ్య, రాజరత్నం ,యాదయ్య,మాజీ సర్పచ్ దయాకర్ చారి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి , ఉడుగు మల్లేష్ ,తోర్పునూరు మల్లేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, మున్నా, భీమగోని మల్లేశం గౌడ్ , శ్రీశైలం, సుర్వి కిషన్ ,శంకర్ రెడ్డి , చేవగొని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే చిన్నారుల మేధో వికాసం

మున్సిపల్ చైర్మన్ గోడిశెల సంధ్యారాణి

అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ పక్షం'

చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం

**రామకృష్ణాపూర్ ఏప్రిల్17 (క్రైమ్ మిర్రర్) :** చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ గోడిశెల సంధ్యారాణి,రాజా రమేష్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కుర్మపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం జాతీయ పోషణ పక్షం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ వేనంక శ్రీనివాస్తో కలిసి చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాలింతలు,గర్భిణీలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్యాకెట్ ఫుడ్స్,జంక్ ఫుడ్ను పిల్లలకు అలవాటు చేయవద్దని సూచించారు. స్థానికంగా లభించే చిరుధాన్యాలు, ఆకుకూరలు,పండ్లు, ఇంట్లో వండిన తాజా ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే శిశువులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం చిన్నారుల విద్యకే పరిమితం కాకుండా గర్భిణీలు,బాలింతల ఆరోగ్య



సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పౌష్టికాహార పథకాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు. సమతుల ఆహారం వల్ల పిల్లల్లో ఎదుగుదల లోపాలు నివారించవచ్చని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ కె. సంధ్యారాణి,అంగన్వాడీ టీచర్ ఎస్. కవిత, ఏఎన్ఎం నిర్మల, ఆశ కార్యకర్త రాధిక, బీఆర్ఎస్ నాయకులు దొడ్డి శ్యామ్,ఆకిరెడ్డి రవీందర్, ఆకిరెడ్డి గోపాల్, బండ శ్రీనివాస్,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** లరంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ క్లస్టర్1 బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇటీవల తన స్వగృహంలోని అనుమానస్పద స్థితిలో మృతి చెందడంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి రాజేష్ స్పందిస్తూ పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,




జిల్లా నాయకులు, వివిధ డివిజన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్యంపై వినియోగదారుల ఆగ్రహం

డీడీలు ఇవ్వడంలో జాప్యంం నిర్లక్ష్య ప్రవర్తనపై విమర్శలు




**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 16:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాశమైలారం శాఖలో బ్యాంక్ మేనేజర్ నిర్లక్ష్య వైఖరిపై వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పథకాల కోసం గురువారం డీడీలు తీసుకునేందుకు వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురైనట్లు తెలుస్తోంది. వినియోగదారులు తెలిపిన వివరాల ప్రకారం, డీడీలు తీసుకునేందుకు వచ్చిన వారితో మేనేజర్ నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. "ప్రస్తుతం డీడీలు ఇవ్వడం లేదు" అని చెప్పడమే కాకుండా, "మీరు అప్లై చేసినా ప్రింటర్ పనిచేయకపోతే డబ్బులు తిరిగి ఇస్తాం, కానీ బ్యాంకు డీడి ఛార్జీలు మాత్రం కట్ అవుతాయి" అని చెప్పడం వారిని ఆశ్చర్యానికి గురిచేసిందని తెలిపారు. మేనేజర్ ప్రవర్తనపై అసంతృప్తి వ్యక్తం చేసిన కొంతమంది వినియోగదారులు తమ ఖాతాలను ఇతర శాఖలకు బదిలీ చేసుకున్నట్లు వెల్లడించారు. బ్యాంకు సేవలను మెరుగుపరచడంతో పాటు వినియోగదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

# వార్తాపత్రికల ప్రజాదరణను కాపాడుకుందాం : టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య



**హైదరాబాద్(క్రైమ్ మిర్రర్)** మీడియా రంగంలో మహిళలకు మంచి అవకాశాలున్నాయని, అవకాశాలను సద్వినియోగం చేసుకొని పాత్రికేయ వృత్తిలో రాణించాలని సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. శుక్రవారం హైదరాబాద్ వనస్థలిపురంలోని ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మహిళా జర్నలిస్టు యాదమ్మ నేతృత్వంలో వెలువడుతున్న జన సమయం పక్ష పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రింట్ పత్రికలకే పరిమితమైన మీడియా రంగం ఇప్పుడు ఎలక్ట్రానిక్ రంగంతో విస్తరించి సమాచారం వేగవంతమైందని తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో వచ్చిన టీవీ, సోషల్ మీడియా, యూట్యూబ్, డిజిటల్ మీడియా వల్ల పత్రిక రంగం ప్రజాదరణ కోల్పోకుండా పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న, మధ్య తరహా పత్రికలను ప్రోత్సహించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా ప్రభుత్వం చిన్న, మధ్య తరహా పత్రికల పట్ల కక్షసాధింపు ధోరణి అవలంభిస్తుందని, ఈ వైఖరి సరైంది కాదని అన్నారు. పాత్రికేయ వృత్తిలో విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పవిత్రమైన జర్నలిజం వృత్తిని అపవిత్రం చేయడం సమాజానికి మంచిది కాదని అన్నారు. పత్రికా రంగంలో ఒక మహిళా జర్నలిస్టు ధైర్యంతో పక్ష పత్రికను నడిపందుకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఏ పత్రికైనా ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలు, వార్తా కథనాలతో ప్రజాధరణ పొందేటట్లు కృషి చేయాలని మామిడి సోమయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అశోక్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంబోడియా సైబర్ ముఠా గుట్టు రట్టు నిందితుడి అరెస్ట్

డిజిటల్ అరెస్ట్ స్కామ్‌తో రూ.24 లక్షల మోసం...






**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సైబరాబాద్ పరిధిలో డిజిటల్ అరెస్ట్ స్కామ్ కేసులో కీలక నిందితుడు గజర్ల అవినాష్ (26), జగిత్యాల జిల్లా కట్లకుంట గ్రామానికి చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో సైబర్ క్రైమ్స్ డీ సీ పీ టీ. సాయి మనోహర్ వివరాల ను వెల్లడించాడు. ఉద్యోగం పేరుతో కాంబోడియాకు వెళ్లిన అతను అక్కడ సైబర్ ముఠా చేత బలవంతంగా మోసపూరిత కాల్స్ చేయించబడి, తర్వాత స్వచ్ఛందంగా మోసాల్లో పాల్గొన్నట్లు విచారణలో వెల్లడైంది. పోలీసుల వేషం వేసుకుని బాధితులకు కాల్ చేసి కేసుల్లో ఇరికిస్తామని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఈ ముఠా, భారత్‌లో మ్యూల్ ఖాతాల ద్వారా సొమ్మును మళ్లించింది. జనవరి-ఫిబ్రవరి 2026లో సుమారు రూ.24 లక్షలు అక్రమంగా లావాదేవీలు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుండి మొబైల్ ఫోన్, పాస్‌పోర్ట్‌తో పాటు రూ.12 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు తన పాత్రను అంగీకరించగా, ఇతర సహచరులను గుర్తించేందుకు, డబ్బు మార్గాన్ని ట్రేస్ చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. ప్రజలు అనుమానాస్పద కాల్స్, లింకులు, స్క్రీన్ షేరింగ్ యాప్స్, కెవైసి లేదా బ్యాంక్ పేరుతో వచ్చే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.



# మృతురాలి కుటుంబానికి 'గాయత్రి నిర్భయ' భీమా భరోసా

రూ. లక్ష చెక్కు అందజేసిన బ్యాంకు మేనేజర్

**మంచిర్యాల, ఏప్రిల్ 17 (క్రైమ్ మిర్రర్) :** ప్రమాదవశాత్తు మరణించిన గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారురాలు తీగుల శారద కుటుంబానికి బ్యాంకు ఆర్థిక భరోసా కల్పించింది. మంచిర్యాల శాఖలో 'గాయత్రి నిర్భయ' సేవింగ్ ఖాతా కలిగిన ఆమె మరణించడంతో, ఖాతాకు అనుబంధంగా ఉన్న ప్రమాద భీమా సౌకర్యం ద్వారా మంజూరైన రూ.1 లక్ష చెక్కును ఆమె కుమారుడు తీగుల వంశీకి అందజేశారు. ఈ చెక్కును బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ కేలేటి ప్రవీణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖాతాదారుల కష్టకాలంలో అండగా నిలవడం బ్యాంకు లక్ష్యమని తెలిపారు. బ్యాంకు ద్వారా రైతులకు వార్షికంగా 10.50 శాతం వడ్డీతో వ్యవసాయ రుణాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించడం ద్వారా పెన్షనర్లు, ఇతర ఖాతాదారులకు గ్రామస్థాయిలోనే బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు ఎల్లందుల శివ కుమార్, ఆర్.రమేశ్,ఎస్. రాజు పాల్గొన్నారు.

# విధులకు హాజరు కానీ పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేసిన సర్పంచ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొరిపిరాల గ్రామం శుక్రవారం రోజు సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది గత 3రోజుల నుండి విధులకు హాజరు కానందున గ్రామ ప్రజల కోరిక మేరకు నీటికి మరియు పారిశుధ్య పనులకు ఇబ్బంది అయినందున గ్రామ సర్పంచ్ పారిశుధ్య పనులను స్వయంగా చేయడం జరిగింది. గ్రామ ప్రజలు సర్పంచ్ ఆంబోజు ధనమ్మ శంకరయ్యకు ధన్యవాదాలు తెలియజేసారు.



## తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర నిరసన..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే విధంగా ఉన్నాయని తీవ్రంగా ఖండిస్తూ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం అనేది సాధారణంగా ఏర్పడినది కాదని, ఇది ప్రజల దీర్ఘకాల పోరాటం మరియు అమరుల త్యాగాల ప్రతిఫలమని ఆయన పేర్కొన్నారు. అలాంటి చరిత్రను అవమానించడం అనేది తెలంగాణ ప్రజల గౌరవాన్ని అవమానించడం వంటిదేనని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మియాపూర్ కాంగ్రెస్ నాయకులు,యువనేత యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. "తెలంగాణ ఆత్మగౌరవం పై ఎవరైనా దాడి చేస్తే యువత ముందుండి ప్రతిస్పందిస్తుంది. మా రాష్ట్ర గౌరవాన్ని కాపాడటం మా బాధ్యత. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు ప్రజల ముందు క్షమాపణ చెప్పాల్సిందే" అని హెచ్చరించారు.దఅలాగే, తెలంగాణ సాధనకు దారితీసిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ సేవలను గుర్తు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి దిశగా అదే



పార్టీ ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉపాధి హామీ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

- సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)ఏప్రిల్ 17:** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాదము జరిగితే ఎలాంటి బీమా సౌకర్యం లేదని వాళ్ళందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఉపాధి హామీ పథకంలో సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బొమ్మలరామారం మండల పరిధిలోని మర్యాల గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలు తెలుసుకున్న అనంతరం నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఉపాధి హామీలో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులు ఎండాకాలంలో ఎండా వేడి తట్టుకోలేక వడదెబ్బకు గురై మరియు పని ప్రదేశంలో కూడా అనేక ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కానీ చనిపోతున్న కార్మికులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఎక్స్గ్రేషియా చెల్లించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఉపాధి హామీలో పనిచేస్తూ ప్రమాదంలో చనిపోతే 10 లక్షల బీమా సౌకర్యం కల్పించి చెల్లించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు మరియు ఆధునీకరణ వల్ల కూలీలకు పని ప్రతి సీజన్లో 10 రోజులు 20 రోజులు కూడా దొరకడం లేదని మిగతా టైంలో కూలీలు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వము దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి ఉపాధి హామీలో సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. రోజురోజుకు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల పెద్ద ఎత్తున నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం మరోవైపు విద్య, వైద్యం సామాన్య మానవులకు, పేదలకు అందనంత దూరంలో ఉండడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీలో రోజు కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన, పోరాట కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ కార్మికులు పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు దెశెట్టి సత్యనారాయణ, కార్మికులు కురుమెండ్ల లత, కుందనపల్లి నిర్మల, లింగారి భాగ్య, అన్నారం ఉమారాణి, బాలమణి, మన్నే అనురాధ, సంపత్ విజయ, మూల నిర్మల, ఐల్ల కల్పన, షేక్ సోగ్రాబి, సానా బేగం, ప్యారారం నర్సింహ, సునీత, అన్యమైన నర్సింహ, ఎర్రోళ్ల పోచమ్మ, ఉప్పునూతల కవిత, సన్నగల్ల ఇందిర, సంగీ అమరావతి, సంగీ యాదగిరి, నల్లగొండ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా రేవా డాన్స్ అకాడమీ గురువర్యులు శ్రీమతి ప్రోటిటీ ముఖర్జీ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. సరస్వతి వందన, గణేశా పంచరత్న, అంబాష్టకం, శ్లోకాంజలి, పుష్పాంజలి, మీనాకు పంచరత్న,భో శంభో, దేవి కౌత్వం అంశాలను మిహిర, శైవి, పర్ణిక, శ్రీష్టి, ఆయుషి, అమైరా, దుర్గాశ్రీ, విన్మయీ , రిహన్సి, కోయిల్ , సమైరా, సెజ్ల, విభా, వీర, రిందా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో భారీ అక్రమాలు చర్యలు తీసుకోవాలంటూ ఎంఆర్‌పీఎస్ నాయకులు డిమాండ్.

**రంగారెడ్డి ప్రతినిధి (క్రైమ్ మిర్రర్ ):** రంగారెడ్డి జిల్లా అమనగల్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు కావాలి శ్రీశైలం ఆరోపించారు. శుక్రవారం ఆయన గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి, సిబ్బందిని ఆధారాలతో ప్రశ్నించారు. గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏజెన్సీ నుండి 5 కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ సిలిండర్లను ఉచితంగా డెలివరీ చేయాల్సి ఉండగా, వాటిని పూర్తిగా పట్టించుకోకుండా మేనేజర్ పురేందర్ శెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ప్రతి సిలిండర్ డెలివరీ సమయంలో ప్రజల నుండి అదనంగా రూ.50 నుండి రూ.60 వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకొని, వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.గ్యాస్ ఏజెన్సీ అక్రమాలను బయటపెడుతున్నాననే కారణంతోనే మేనేజర్ పురేందర్ శెట్టి తనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని శ్రీశైలం ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రతి విద్యార్థి చదివే నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ముదిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "ఎవ్రీ చైల్డ్ రీడ్స్ సెలబ్రేషన్స్" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముదిగొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో మమేకమై వారి పఠన నైపుణ్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్కిట్లు ప్రదర్శించడం, కథలు చదవడం, ఆత్మ విశ్వాసంతో పఠనం చేయడం వంటి కార్యక్రమాలు చూసి తాను ఎంతో ఆనందానికి లోనయ్యానని కలెక్టర్ తెలిపారు. "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" కార్యక్రమం ప్రారంభించిన ఉద్దేశ్యం నెరవేరుతోందని, సాధించిన పురోగతిపై సంతోషం వ్యక్తం చేశారు. చదవడం ఒక అత్యంత ముఖ్యమైన నైపుణ్యమని, చదవగలిగితే రాయడం, మాట్లాడడం సులభమవుతాయని అన్నారు. చదవలేని పిల్లలకు ఆత్మవిశ్వాసం తగ్గిపోతుందని, ఈ సమస్యను ప్రారంభ దశలోనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 29 వేల మంది విద్యార్థులు పఠన నైపుణ్యాలు సాధించారని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని స్వంతంగా స్వీకరించి విజయవంతం చేయడం అభినందనీయమని, ప్రతి ఉపాధ్యాయునికి తన అభినందనలు తెలియజేశారు. ప్రారంభంలో కేవలం 12-13 శాతం మంది విద్యార్థులు మాత్రమే వాక్యాలు చదవగలిగితే, ప్రస్తుతం అది 84 శాతానికి పెరగడం ఉపాధ్యాయుల కృషి ఫలితమని తెలిపారు. మిగిలిన 16 శాతం మంది విద్యార్థులు కూడా పఠన నైపుణ్యాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజూ ఒక గంట సమయం కేటాయిస్తూ పఠన నైపుణ్యాల పెంపుకు ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి మరింత ఉత్సాహంతో కార్యక్రమాన్ని కొనసాగించి, ఇండిపెండెన్స్ డే నాటికి 100 శాతం పఠన నైపుణ్యాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. వాక్యాలు చదవడమే కాకుండా, ప్రవాహంగా చదవడం, అర్థం చేసుకోవడం కూడా సమానంగా ముఖ్యమని అన్నారు. 3వ తరగతికి నిమిషానికి 30 పదాలు, 4వ తరగతికి 40 పదాలు, 5వ తరగతికి 50 పదాలు చదవగలిగే లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదివిన విషయాన్ని అర్థం చేసుకునే సామర్థ్యం కూడా పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకంగా రూపొందించిన టిఎల్ఎం చాలా ఉపయోగకరంగా ఉందని, ముదిగొండలో నిర్వహించిన టిఎల్ఎం మేళా, పోటీలు ప్రశంసనీయమని తెలిపారు. బడి బాట కార్యక్రమంలో "ఎవ్రీ చైల్డ్ రీడ్స్" వీడియోలను ప్రదర్శించి, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమం కలెక్టర్‌గా తనకు అత్యంత సంతృప్తి ఇచ్చిందని, ఒకసారి పిల్లలు చదవడం ప్రారంభిస్తే వారికి ఇక ఎలాంటి అడ్డంకి ఉండదని తెలిపారు. ఆనతరం ప్రతిభ కనబడిన విద్యార్థులకు బహుమతులు, మెమెంటో, ప్రశంస ప్రతాలను కలెక్టర్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కేటాయించాలి




**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం)దఏప్రిల్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ భవనంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ప్రెస్ మీట్ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లచంద్ర స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ(1) ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 15 శాతం రిజర్వేషన్లలో వర్గీకరణ ప్రకారం జనాభా ప్రాతిపదికన 11% రిజర్వేషన్లు మాదిగల కేటాయించాలి.(2) మాదిగల జనాభా 10 నుండి 11% ఉంటుందని మా అధినేత మందకృష్ణ మాదిగ గారు మొదటి నుండి చెబుతున్నారు అది కుల గణన సర్వేతో స్పష్టమైంది.(3) కుల గణన ఇంకా పూర్తిస్థాయిలో శాస్త్రీయంగా జరగలేదు. అలా జరిగితే మా జనాభా ఇంకా రెట్టింపు స్థాయిలో పెరుగుతుందనేది నిజం.(4) కొంతమంది మేధావుల ముసుగులో జాతికి అన్యాయం చేసే విధంగా కేటాయించిన 9 శాతం రిజర్వేషన్లను స్వాగతించారు. వారు జాతికి ద్రోహం చేశారు అనేది రుజువైంది.(5) పాలకుల మెప్పు కోసం జాతికి అన్యాయం చేసే విధంగా వ్యవహరించిన ద్రోహులకు జాతిలో స్థానం ఉండదు.(6) ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చే సందర్భంలోనే మంద కృష్ణ మాదిగ 11% శాతం వాటా మాదిగలకు కేటాయించాలని రేవంత్ రెడ్డిని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు.(7) మాదిగలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ప్రస్తుతం రేవంత్ రెడ్డి మీదనే ఉన్నది.(8) మాదిగల్లో ఉన్న పేదరికం తొలగించడానికి అన్ని రకాల నిర్ణయాలు తీసుకోవాలి.(9) మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ జాతి మరింత సంఘటితం కావాలి. బలమైన శక్తిగా ఎదగాలి.(10) మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల అత్యున్నత కమిటీలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి చోటు కల్పించినందుకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు. ఇది మా జాతికి లభించిన గుర్తింపు, గౌరవం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేలా శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు కుతాడి సురేష్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కోట ఉపేందర్ మాదిగ, బండారు శివ శంకర్ మాదిగ, కందుల నర్సింగరావు మాదిగ, దర్గాయి దేవేందర్ మాదిగ, అందే సాయి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆలేటి మల్లారెడ్డి తల్లి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మందాడి రామకృష్ణారెడ్డి, ఎండి ఖలీల్, అంజిరెడ్డి, మాదారబోయిన శ్రీను, గిలకత్తుల శ్రీను, రాజు, మరియు గ్రామస్తులు రమేష్, మాధవరెడ్డి, సతీష్, ఐలయ్య, ఎల్లయ్య, లక్ష్మారెడ్డి, యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు ఓఆర్ఎస్ ప్యాకేట్లను అందచేసిన ఎంపీడీఓ



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 17:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు ఓఆర్ఎస్ ప్యాకేట్లను ఎంపీడీఓ జె రాములు నాయక్ సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డిలు అందచేసారు. అనంతరం ఏఫ్ఏలతో మాట్లాడుతూ ఇచ్చిన ఓఆర్ఎస్ ప్యాకేట్లను గ్రామాల్లో ఉపాధి హామీ పని చేసే కూలీలకు పని ప్రదేశం అందచేయాలని ఎండలు అధికంగా ఉన్నందున కూలీలు వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలి అన్నారు.

## అతివేగంగా వచ్చిన లారీ ఢీకొని యువకుడి దుర్మరణం

**చింతపల్లి(క్రైమ్ మిర్రర్):** చింతపల్లి మండలం రాంనగర్ గ్రామ శివారులో, శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో, మహబూబ్ నగర్ టౌన్ ముక్తాబ్ నగర్‌కు చెందిన, మస్త్రీ గిరిధర్ గౌడ్ (28) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని సోదరుడు అరవింద్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గిరిధర్ గౌడ్ తన స్నేహితుడు అవినాష్‌తో కలిసి, మల్లేపల్లి నుండి హైదరాబాద్‌కు తన మారుతీ డిజైర్ కారులో వెళ్తుండగా, రాంనగర్ గ్రామ శివారులో ఎదురుగా అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన తమిళనాడు రిజిస్ట్రేషన్ లారీ, (టిఎన్ 04 ఏఆర్ 2372) కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గిరిధర్ గౌడ్ సంఘటనా స్థలంలోనే మరణించగా, కారులో ఉన్న అతని స్నేహితుడు అవినాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అవినాష్‌ను వెంటనే చికిత్స నిమిత్తం, మల్లేపల్లిలోని లైఫ్ స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని, తమిళనాడుకు చెందిన సెంథిల్ కుమార్ అనే డ్రైవర్ నడుపుతున్నట్లు గుర్తించారు.